'ఏవే పోస్టు బాబాయ్! మా అత్తమ్మకి ఉత్తరాలేమన్నా వచ్చాయా?' పెండేనికి తాడు కట్టుతున్న కనకయ్య అటువయిపు వస్తున్న పోస్టుమేన్ రాఘవయ్యను చూచి అడిగాడు. పోస్టుమేన్ రాఘవయ్యను చూడగానే వుత్తరాలేమన్నా వున్నాయా అని అడగటం కనకయ్యకు సరదా. ఎప్పుడు ఎక్కడ కనిపించినా అడుగుతాడు. ఆఖరికి చీకట్లో చెరువుదగ్గర కనిపించినా సరే అడుగుతాడు.

'చెరువు దగ్గరకూడా వుత్తరాలేనా బుల్లోడా? వత్తాయిలే, పెళ్లాం దగ్గర్నుంచి వుత్తరమంటే ఎంత సంబరమో పిల్లాడికి-' కళ్ళజోడు పైనుంచి చూస్తూ నవ్వుతూ అంటాడు పోస్టుమేన్ రాఘవయ్య.

'ఛీ పోవే బాబాయి-' సిగ్గుతో కులుకుతూ అంటాడు కనకయ్య.

ఆ రోజు అడిగినదానికి రాఘవయ్య చేతిలోని వుత్తరాలకట్టలో వెతుకుతూ, 'వుత్తరమా బుల్లోడా-చింతాకు మాణిక్యమ్మకు ఒక కార్డు వుండాలే-అదే చూత్తున్నా....ఆఁ-కనపడింది....ఇంద బుల్లోడా తీసుకో-' అని, ఒక కార్డు బయటికి తీసి యిచ్చాడు.

మురికి చేతులను బనీనుకు తుడుచుకుని జాగ్రత్తగా కార్డును అందుకున్నాడు. కార్డుకు ఎక్కడ మురికి అంటుకుంటుందోనని కొసన పట్టుకుని అటు ఇటు త్రిప్పుతూ, 'ఎక్కణ్నుంచి వచ్చింది బాబాయ్?' అని అడిగాడు.



'ఎక్కణ్నుంచి వత్తది బుల్లోడా? దొరసాని కాడ్నుంచి వచ్చింది. సీమరాణి నీ పెళ్ళాం రాసింది రా పిచ్చి సన్నాసి-'

ఆ మాట వినగానే కనకయ్య ఎగిరి గంతేసి, 'వుత్తరం వచ్చింది-వుత్తరం వచ్చింది - రాజ్యం రాసింది అత్తమ్మోయ్-' అంటూ హడావుడిగా లోపలకు పరుగెత్తాడు.

'ఏవిటో ఆ పాలి కేకలు. ఆఁ-వుత్తరమా? అమ్మాయి రాసిందా? రాజ్యం రాసిందా? తే. తే. ఇటు తే-' అని కనకయ్య చేతిలోని కార్డును లాక్కుంది చింతాకు మాణిక్యమ్మ, ఏరుతున్న బియ్యం సంగతి కూడా మర్చిపోయి.

కార్డును క్రిందకు మీదకు చూస్తూ,

చదువురాని మొద్దు
అరిగె రామారావు

'అమ్మాయి రాసిందేనా కనకా ?' అంది.

'అవునత్తమ్మ. రాజ్యం రాసిందే. పోస్టుమేన్ రాఘవయ్యబాబాయి చెప్పాడు కూడ-'

'అవును - రాఘవయ్య చెప్ప వల్సిందే ? నీకేమన్నా తెల్సి చస్తుందా ఏమన్నానా ? చదువా చట్టుబండలా ?' అని, మళ్ళీ ఏదో జ్ఞాపకం వచ్చినట్లు, 'ఏమన్నావురా ? రాజ్యమా ? దాన్ని రాజ్యం గిజ్యం అనవద్దని ఎన్నిసార్లు చెప్పాలి ? దాని పేరు స్వరాజ్యలక్ష్మి... చింతాకు స్వరాజ్యలక్ష్మి. తెల్సిందా ? ఆఁ-' అంది, కనకయ్యవంక రుసరుస చూస్తూ.

కనకయ్య అమాయకంగా, 'చింతాకు స్వరాజ్యలచ్మి కాదత్త - తుమ్మల స్వరాజ్యలచ్మి-' అన్నాడు.

కనకయ్య అన్న మాటతో మాణిక్యం మొగంలోని కళంతా జారి పోయింది. దిగులుగా నిట్టూర్చి, విచారంగా తల పట్టుకుని, 'అవునదతుమ్మలదే ! ఆ సచ్చినోడు దాన్ని చిన్నప్పుడే నీ కేసి కట్టాడుగా ? సచ్చి ఏ లోకాన వున్నాడో ఏమో నా తల్లి గొంతు నిలువునా కోశాడుగందా- ఈ మొద్దుపచ్చినాడికి కట్టి-'అని, కనకయ్య మొగాన మెటికలు విరిచింది.

పాపం కనకయ్య బిక్కమొగం వేశాడు.

'ఓరి రామచంద్రా ? ఎక్కడున్నావురా తండ్రి-' అంటూ తన మహా కాయాన్ని బరువుగా లేపి నిల్చుంది.

చీర కుచ్చిళ్ళు విదిలించి, ముసలి జుట్టును కొనగోళ్ళతో దువ్వుకుని జుట్టును ముచ్చట ముడేసుకుంటూ, 'అట్టా వెళ్ళి-ఆ కోమటి రత్తయ్యతో వుత్తరం చదివించుకునొస్తా. ఏదున్నా డంటే చదువా చట్టుబండలా ? ఎన బోతువాటం వీడూనూ, కోస్తే ఇవతల వూరికి అవతల వూరికీ సరిపోతాడు.... మా అమ్మ-దొరసాని-పట్నంలో కాలేజిలో బి.యే. చదువుతోంది. ఆ బంగారుతల్లికి, వీడికి సాపత్తం ఏమిటి -పేరబ్బం కాకపోతే-' అని, దొర్లుకుంటూ దొర్లుకుంటూ బయటికి నడిచింది.

పెండేన్ని దగ్గరకు లాగుతూ, 'ఒరేయ్ కనకా ! పలకడేం వమ్మా- ఈడి చెవుల్లో జిల్లేల్లు మొలవా ? నిన్నేరా మొద్దు సచ్చినాడా ? ఆ బియ్యం ఏరి పొయ్యిమీద పడేయ్. గొడ్లకు వులకపిండి రుబ్బివుంచు నేను వచ్చేసరికి-'అని అంది. కాదు, అరచింది.

మాణిక్యమ్మ అటు వెళ్ళగానే వళ్ళో చేట పెట్టుకుని, వుషారుగా పదాలు పాడుతూ, బియ్యం ఏరటం మొదలు పెట్టాడు మాణిక్యమ్మ తిట్టిన కటికతిట్లు కనకయ్యమీద పనిజేయ లేదు. కనకయ్యలో వున్నదే అది.

ఎవరెన్ని అన్నా పట్టించుకోడు. తిట్టినా సరే దులిపేసుకు పోతాడు. తన తత్వం ఏమిటో తనది. ఒకరి మాట తనకు పట్టదు; పట్టించుకోడు. అలా పట్టించుకునేవాడయితే, అత్తామామల తిట్లకు జడిసి చిన్నప్పుడే బుద్ధిగా చదువుకునేవాడు. రాజ్యం లాగా పట్నంలో కాలేజీలో ఏ ఎమ్మేయో చదువుతూ వుండి వుండేవాడు ఈపాటికి.

కనకయ్యకు చిన్నప్పట్నుంచీ చదువు అంటే ఇష్టం లేదు. అతని చిన్నతనంలోనే తల్లి చనిపోయింది. ఇంట్లో వున్నా, బడి కెళ్ళినా తల్లే గుర్తుకు వచ్చేది. చెరువుగట్ల వెంబడి, జువ్వి చెట్లమీద ఎక్కి, గొడ్లకాడ కుర్ర వాళ్లతో ఆటలు ఆడుకుంటున్నప్పుడు తల్లిని మర్చిపోయేవాడు. అలా చెరువు గట్లవెంట తిరగటం, సావాసగాళ్లతో తిరగటం కనకయ్యకు అలవాటయి పోయింది. మేనమామ వచ్చి, తల్లీ దండ్రీ లేని తనను ఈ వూరకి తీసికొని వచ్చి తన యింట్లో పెట్టుకున్న తర్వాత కూడా కనకయ్యకు ఆ అలవాటు పోలేదు. 'నీ కంటె చిన్నది, ఆడపిల్ల రెండు పూటలా బడి కెళ్ళి చదువు కుంటున్న రాజ్యాన్ని చూచి అయినా బుద్ధి తెచ్చుకోరా' అని మేనమామ ఎన్ని తిట్టినా కొట్టినా కనకయ్య తన అలవాటును మానుకో లేకపోయాడు.

కనకయ్య మేనమామ చెంగయ్య, చెల్లెలు చనిపోయే ముందు, కనకయ్యను పెంచి, పెద్దజేసి పెద్ద చదువులు చదివించి తన కూతురు రాజ్యాన్ని యిచ్చి పెళ్ళి చేస్తానని మాట యిచ్చాడు. తన చెల్లెలికిచ్చిన మాటను నిలుపుకోవాలని చెంగయ్య ఎంతో ప్రయత్నించాడు. కనకయ్యకు నయానా భయానా చెప్పి చూశాడు. కాని లాభం లేకపోయింది. విసిగి చేసేదిలేక వూరుకున్నాడు. చదువులు చెప్పించలేకపోయినా కూతురిని అయినా యిచ్చి పెళ్ళి చేద్దామనుకు న్నాడు. అందుకు మొదట్లో మాణి క్యమ్మ పడనీయలేదు. కాని కనకయ్య పేరున ఎనిమిది ఎకరాల భూమి వుండే సరికి నోరు మూసుకుని వూరుకుంది. కనకయ్యకు పదహారవ సంవత్సరంలో చెంగయ్య మంచాన పడ్డాడు. తను కన్ను మూసేముందుగా రాజ్యం కనకయ్యల పెళ్ళి కళ్లారా చూడాలని పెళ్ళి ప్రయత్నాలు చేయించాడు చెంగయ్య. అప్పటికి రాజ్యానికి పద కొండో సంవత్సరం. ఆరో క్లాసు చదువుతోంది. ఇంత చిన్నవయస్సులో అప్పుడే పెళ్ళి ఏమిటని మాణిక్యమ్మ నసిగింది. ఎంత నసిగినా పెళ్ళి ఆగ లేదు. జరిగిపోయింది. పెళ్ళయిన కొన్నాళ్ళకు చెంగయ్య కళ్ళు మూశాడు. ఇంక మాణిక్యమ్మదే

రాజ్యం! క్రింద పెట్టి మీద పెట్టి కనకయ్య పేర నున్న భూమిని తన పేర రాయించుకుంది. కనకయ్యను జీతగాడికంటె కనాకష్టంగా చూడటం మొదలు పెట్టింది. కూతురుమీద పంచ ప్రాణాలు పెట్టుకుంది. కూతురును డాక్టరమ్మను చేయాలని బస్తీకి పంపి కాలేజీ చదువు చెప్పిస్తోంది.

కనకయ్య బియ్యం పరటం పూర్తి చేసి, పొయ్యి రాజేసి ఎసరు పెట్టాడు. రోట్లో పులవలు వేసి వుషారుగా రుబ్బటం మొదలు పెట్టాడు.... రాజ్యం కాదు కాదు, స్వరాజ్యలక్ష్మి-ఎప్పుడు వస్తుందో ఏమిటో. సంక్రాంతి శలవులకు వచ్చింది. మళ్ళీ ఇంతవరకు రాలేదు. ఇవ్వాళ్ళ రాసిన కార్డులో తనెప్పుడు వచ్చేది రాసి వుంటుంది. సంక్రాంతి పండుగకు వచ్చినప్పుడు రాజ్యం బలే బాగుంది. బస్తీనీళ్ళు వంటికి బాగా పడ్డాయట్టుంది. బాగా రంగు తేలింది - మనిషి నున్నగా బంగారం మెరిసిపోయినట్లు మెరిసి పోతోంది. మెరవక ఏం జేస్తుంది, అత్తమ్మ బస్తీ కెళ్ళే వాళ్ళచేత తేప తేపకు ఇన్నిన్ని సున్నివుండలు, ముంతలకొద్ది నెయ్యి పంపుతుంటే. సంక్రాంతికి వస్తున్నప్పుడు స్టేషనుకు సవారిబండి కట్టుకెళ్తానంటే అత్తమ్మ పడనీయలేదు. కరణంగారి బండిని ఆళ్ళ జీతగాడితో పంపించింది. తనకేమో బండి తోలటంకూడ చేతగాదంట. తన కూతుర్ని ఎక్కడ పడేస్తానో నని భయం.... రాజ్యం బండి లోంచి దిగి తన్ను చూచి నవ్వి, 'ఏం బావా, బాగున్నావా?' అని పలకరించింది. 'బాగుండకేం మాయరోగమా?' అని అత్త అంటుకుంది. ఈ అత్తముండొకటి-రాజ్యానికసలు తనంటే ఇష్టమే? ఈ మాయదారి ముండే పడనియటం లేదు. రాజ్యం తనను ఏమీ అనదు. పోయినసారి వచ్చినప్పుడు రాజ్యం లేనప్పుడు దాని గది లోకి వెళ్ళి అది బస్తీ నుంచి తెచ్చిన బొమ్మల పుస్తకంలో బొమ్మలు చూచుకుంటుండగా రాజ్యం వచ్చింది. తనకు బలే భయం వేసింది. ఏమన్నా అంటుందేమో నని పణికిపోయాడు. రాజ్యం ఏమీఅనలేదు. 'ఏంటి బావా! బొమ్మలు చూచుకుంటున్నావా? చూచుకో-ఫర్వాలేదులే-' అంది. అదే గనక ఈ అత్త అవుతేనా?.... ఈ అత్త అనుకుంటుంది, రాజ్యం బస్తీ చదువులు చదవటం తన కిష్టంలేదని. ఈ అత్తది వుత్త పిచ్చమేళం. రాజ్యం పెద్ద పెద్ద చదువులు చదవటం తనకు మాత్రం ఇష్టం కాదా! ఫలానోడి పెళ్లాం ఇన్ని చదువులు చదివింది అంటే తన కెంత ఇది-నేను చదవక పోయినా అది చదువుతుంటే తన కెందుకు బాధ? రాజ్యం చదువుకు యిబ్బంది కలుగు

**"అలా చూస్తారేం బాబుగారు - నన్నెరగనట్టు?! మీ ఇంటి కెదురుగా క్రాపింగు షాపు ఉందే...ఆ సెలూన్ నేనే కదండి పెట్టిందీ...!**

తుందని కదా తన సంగతి బయట పెట్టకుండా వుంది....

కనకయ్య తనలో తాను ముసిముసి నవ్వులు నవ్వుకుంటుండగా బయటి కెళ్ళిన మాణిక్యమ్మ వచ్చింది.

'ఒక్కొ ముంపతేను. ఎంద్రూ? నీలో నీవు మురిసిపోతున్నావు?'

'ఏం లేదత్త-ఆఁ-రాజ్య-స్వరాజ్య లక్ష్మి ఏం రాసింది?'

'మా అమ్మకు పరీక్షలు అయిపోయాయంట. ఇంటి కొస్తున్నానని రాసింది-ఆఁ-రాకపోయినా నీ కివన్నీ దేనికిరా? ప్రతి దాంట్లో నేనున్నానంటూ అందుకుంటావు? ఇంతకీ పిండి రుబ్బేవా?'

'ఓయస్‌గా-చూ డెట్టా రుబ్బేనో? కాటుకలాగా మెత్తగా తయారు చేశాను తెల్సా?'

'పడిశావు లే-'

* * *

ఆ రోజు రాజ్యం వచ్చే రోజు.

కనకయ్య రోజూకంటె ఆవాళ పెందరాళే నిద్ర లేచాడు. చెకచెక తన పను లన్ని పూర్తి చేసుకున్నాడు. చెరువునుండి కావిడేసుకొచ్చేటప్పుడే చెర్లో శుభ్రంగా స్నానం చేసివచ్చాడు. తలకు ఆముదం పట్టించి నున్నగా దువ్వుకున్నాడు. తిలకం బొట్టు పెట్టుకున్నాడు. రెండురోజులకు ముందుగానే చాకలి రామితో చెప్పి చలవ చేయించిన పంచ కట్టాడు. కురచ చేతుల చొక్కా తొడిగాడు. చెంగయ్య మాను జరీకండవా బయటికితీసి మెళ్లో వేసుకుని, పంతులుగారి దొడ్లో కోసు

కొచ్చిన సంపెంగపూలు చెవులో దోపాడు. గిత్తల్ని బయటికి తీసి బండి కట్టి, బండిలో పరచటానికి తివాచీ తీసుకురావటానికి లోపలి కెళ్ళాడు. లోపలి కొచ్చిన కనకయ్యను క్రిందకు మీదకు చూచి, 'ఏంటిరోయ్? సోకు చేసుకున్నావు?' అని మాణిక్యమ్మ అడిగింది.

'టేసన్కు వెళ్తున్నా-' ముసిముసిగా నవ్వుతూ అన్నాడు.

'మా బాబే! చాల శ్రమపడ్డావు గాని ఇకెళ్ళు: వెళ్ళి ఆ పేడ గ్రొక్క పిడకలు కొట్టు-ముందు పాసన కొట్టం దమ్మాయిక' అంతే.'

'రాజ్యం ఇవాళ వస్తుంది కదత్తా! మురెక్కా వస్తుంది. బండి తీసికెళ్ళక పోతే-'

'తెల్లవారుఝామునే నాయుడి గారి బండి పంపానురా-'

పాపం, కనకయ్య నీళ్ళుకారి పోయాడు. 'అదేంటి అత్తా, నిన్న నీవే అన్నావుగా, నేను తీసుకు వెళ్ళమని-'

'టింగురంగా అంటూ నీవు వెళ్ళితే యింటికాడ పని లెవడు చేస్తాడురా నీ అబ్బ! పద, పద, ఆ పేడ పనేంటో చూడు....దసరా బుల్లోడిలాగా తయారయ్యావు-' మాణిక్యమ్మ విదిలించికొట్టేసరికి ఓక్కు మొగం వేసుకుని సావిట్లోకి నడిచాడు కనకయ్య.

పిడకలు చేస్తున్న కనకయ్య బయట ఎద్దుల గంటల మ్రోతలు వినగానే పరుగెత్తుతూ సావిట్లోకి వచ్చాడు.

మాణిక్యమ్మ, బండి దిగిన కూతురు ముందు ఎర్రనీళ్ళు దిష్టి తీసిపోస్తూ, 'అదేంటే తల్లి, అలా పీక్కుపోయావు, తెల్లగా పాలిపోయావేంటే మా అమ్మ-' అంది.

రాజ్యం తల వంచుకుని, 'పరీక్షలు కదే!' అంది.

పేడ చేతులతో వచ్చిన కనకయ్యను చూచి పలకరింపుగా నవ్వింది రాజ్యం.

'పూ-ఛీ-తప్పుకో, తప్పుకో, పేడ కంపూ నువ్వూ. రాంగానే ఎదురు-' మాణిక్యమ్మ కూతుర్ని లోపలికి తీసికెళ్తూ కనకయ్యమీద విసుక్కుంది.

సామాను లోపల పెట్టి బండిలోని కెళ్తున్న నాయుడిగారి బండివాడు కనకయ్యను చూచి నవ్వుతూ, 'దొరసాని దిగిందిగా-ఇక కనకయ్యకు రెండు చేతుల నిండా పనే!' పరాచిక మాడాడు.

కనకయ్య దిగులుగా పేడచేతుల వంక చూచుకున్నాడు.

రాజ్యం బస్తీనుంచి వచ్చి నాలుగు రోజు లయింది.

శాస్త్రుల్లుగారింటి కెళ్ళొచ్చిన మాణిక్యమ్మ, 'ఒరేయ్ కనకాయ్!' అని కేక వేసింది. వగ్గంతాళ్ళు పేనుతున్న కనకయ్య పరుగెత్తుకుంటూ వచ్చాడు

కాగులో నీళ్లు కాగాయట్టుంది. కాగు బయటికి పెట్టు' అంది.

'రాజ్యం స్నానం చేసిందిగా, ఇంకెందుకు?'

'చేసింది లేవోయ్-'

'మరి నీవు చేస్తావా?'

'అబ్బబ్బ ప్రతిదానికి ఇరవైనాల్గు ప్రశ్నలు వేస్తావేరా? నీకే. తలంటుకుందువుగాని. బయట పెట్టి తువ్వాల కట్టుకురా-' అంది మాణిక్యమ్మ.

మాణిక్యమ్మ పసరు పోస్తుంటే తల రుద్దుకుంటున్న కనకయ్యకు అంతా అయోమయంగా వుంది. ఆ రోజు అత్త పనిమాల తనకు తల ఎందుకు అంటుతుందో అర్థం కాలేదు. పండుగేమీ లేదు. ఎప్పుడన్నా పండుగకు తలంటుకోవల్సి వస్తే తనే పసరు పోసుకుని తనే తల రుద్దుకునేవాడు. ఈ రోజేమో అత్త దగ్గరుండి పసరు పోస్తోంది. రాజ్యం వచ్చిన దగ్గర్నుంచీ అత్త అదోకమాదిరిగా వుంటోంది. ఇదివరకులాగా చీటికి మాటికి తనను తిట్టటం లేదు. పూరికే తిట్టవద్దని రాజ్యం చెప్పిందేమో. అదేంటో ఈసారి రాజ్యంకూడ అదోక మాదిరిగా వుంది. ఇదవరకు యింటికొస్తే చక్కగా ముస్తాబయి పాటలు పాడుతూ, యింట్లో చెక్కపుయ్యాల వూగుతూ, పుస్తకాలు చదువుకుంటూ వుండేది. మరీసారి ఏమయిందో ఏమిటో, వచ్చి నాల్గురోజు లయినా గది వదిలి బయటికి రావటం లేదు. ఎప్పుడు చూచినా గదిలోనే పడుకుంటుంది. ఏంటో అంతా గమ్మత్తుగా వుంది....

కనకయ్యకు వాళ్ళత్తమ్మ పిండి వంటలతో భోజనం పెట్టేసరికి ఇంకా గమ్మత్తు అనిపించింది. చెంగయ్యమామ పట్టుపంచె పెట్టె అడుగునుంచి బయటికి తీసి కట్టుకోమంది. కనకయ్య అమాయకంగా, 'ఇవన్నీ దేనికత్తమ్మా?' అని అడిగాడు. 'కట్టుకోరా అంటుంటే' అని గదమాయించింది. కనకయ్య కిక్కురుమనకుండా కట్టుకున్నాడు.

భోజనం అయినతర్వాత కనకయ్య మెల్లగా బయటికెళ్తుంటే చూచి, 'ఎక్కడికిరా చీకట్లో?' అని అడిగింది మాణిక్యమ్మ.

'కోమటి రత్తయ్య కొట్టుదాక. అత్తమ్మ. ఇంత బెల్లం ముక్క నోట్లో వేసుకుందామని-' నీళ్ళు నమిలాడు.

'బెల్లం లేదు, సున్నం లేదు. ఇంద- ఊఁ-ఈ తాంబూలం వేసుకో-'

ఈ రాత్రికి గాలివానా తప్పదు, అత్త ఇంత ప్రేమ కురిపిస్తోంది అనుకున్నాడు కనకయ్య. తాంబూలం వేసుకోవటం పూర్తి అయిన తర్వాత మాణిక్యమ్మ, కనకయ్యను చూచి. 'ఈ రాత్రికి అమ్మాయి గదిలో పడుకోరా కనకాయ్-' అంది.

'ఎందు కత్తమ్మా? రాజ్యం గది లోకి వెళ్ళితే కాళ్ళు ఇరగకొట్టుతా నన్నావుగా ఇదివరకు-' పట్టుపంచె ఎర్రంచువంక చూస్తూ గొణిగాడు కనకయ్య.

'అబ్బబ్బ-అన్నీ పీడి కెక్కడ చెప్పి చావనమ్మా - ఫర్వాలేదురా బాబు, ఇప్పుడు నేనే వెళ్ళమంటున్నానుగా వెళ్ళు-' అని లోపలికి నెట్టింది.

'అత్తమ్మో, నా గొంగళి గొడ్ల సావిట్లో వుంది-' అని కేక పెట్టాడు.

'ఛా-ఫా-' అని బయట గోళ్ళెం పెట్టింది.

కనకయ్య ఇటు తిరిగి చూశాడు. బల్లమీద సున్నివుండలు, పంచదార చిలకలు, అగరుపత్తులు కనిపించాయి. కనకయ్య చూపులు అటునుండి ప్రక్కకు జరిగాయి. పందిరిమంచం, తెల్లటి దుప్పటి, తలగడలు, మంచానికి చివరగా తల వంచుకుని రాజ్యం కూర్చుంది. పెద్ద జడ, జడలో మల్లె పూలు, సిల్కుచీర, గూట్లో వెలుగు తున్న కోడిగ్రుడ్డు దీపం. అత్తమ్మ లోపలి కెందుకు పంపిందో కనకయ్యకు అప్పుడు కాస్త అర్థమయింది. అయినా భయమే. రాజ్యాన్ని పలకరిద్దా మను కున్నాడు. పలకరిస్తే ఏమన్నా అంటుం దేమో-'అమ్మోయ్-' అని అరుస్తుం

దేం చెయ్యాలో? ఏం చేయకూడదో! అంతా గాబరాగా, అయోమయంగా వుంది. వళ్ళంతా చెమటలు పట్టు తున్నాయి. గొంతు తడి ఆరిపోతోంది. రాజ్యాన్ని వూరికే చూడాలనిపిస్తోంది. రాజ్యాన్ని తాను చూడటం, మాణిక్య మ్మత్త ఏ కిటికీలోంచో తొంగిచూచి, రాజ్యానికి దిష్టి తగులుతుం దని దిష్టి తీసివేసి తన్నెక్కడ దుమ్మెత్తి పోస్తుందో నని భయం....

ఇంతలో సన్నటి ఏడ్పు వినిపిం చింది. కనకయ్య రాజ్యం వంక చూశాడు. రాజ్యం సన్నగా వెక్కి వెక్కి ఏడుస్తోంది. రాజ్యం ఏడవట మేమిటి? అసలు రాజ్యాన్ని ఏడిపించే విషయం ఏమిటి? రాజ్యం ఏడవటం చూస్తుంటే తన గుండె తరుక్కు పోతుంది.

మెల్లగా రాజ్యందగ్గరి కెళ్ళి భుజం మీద చేయి వేసి, 'రాజ్యం, ఎందు కేడుస్తున్నావు?' అని మెల్లగా అడి గాడు.

రాజ్యం ఏడుపు ఇంకా ఎక్కు వయింది.

'ఏడవ్వాకు రాజ్యం. నీవు ఏడు స్తుంటే నాకూ ఏడుపు వస్తుంది. అత్త నీ ఏడ్పు విన్నదంటే నేనే నిన్ను ఏడి పిస్తున్నా నని నన్ను తిట్టిపోస్తుంది....

"జోస్యం చెప్పించుకొని మట్టిబెడ్డలు ఇస్తున్నావేమయ్యా ? "

"ఇప్పుడే కదయ్యా ఈ క్షణంనించీ నే పట్టిందంతా బంగార మనుకో అని చెబితివి మరి..."

---

నని భయమా? నీకిష్టం లేకపోతే నేనేమీ చేయను రాజ్యం .... అయ్యో వూరుకో రాజ్యం- నేను బయటి కెళ్ళిపోతానులే-' అని వెనక్కి తిరిగాడు.

'ఆగు బావ-' అని చేయి పట్టుకుంది రాజ్యం. కనకయ్య ఆగిపోయాడు. మంచంమీద కూర్చోమంది. కూర్చున్నాడు.

'అమ్మ నిన్ను లోపలి కెందుకు పంపిందో తెల్సా?' అని అడిగింది.

తెలుసన్నట్లు సిగ్గుపడ్తూ తలకాయ వూపాడు.

రాజ్యం రెండు చేతుల్లో మొగాన్ని పెట్టుకుని భోరు మని ఏడ్చింది. కనకయ్యకు గాభరా ఎక్కువయింది.

'అసలు సంగతేమిటో చెప్పు రాజ్యం-'

'బావా- నేను మంచిదాన్ని కాదు బావ .... చెడిపోయాను .... పూర్తిగా చెడిపోయాను-' రాజ్యం వెక్కిళ్ళు పడుతోంది. లావుగా వుబ్బిన కళ్ళతో రాజ్యం శోకమూర్తిలాగా వుంది.

'నే నిప్పుడు పట్టునునిపిని కాదు బావ- నా కిప్పుడు మూడో నెల. మా కాలేజీ కుర్రవాడొకడు నన్ను ప్రేమించినట్లు నటించాడు. నన్ను మోసపుచ్చాడు. ఇలా దగా జేశాడు. అతని అందానికి, తీయటి మాటలకు మోసపోయాను- ఇలా దగాపడ్డాను... చనిపోదా మనుకున్నాను - చావలేక

పోయాను-' రాజ్యం కళ్ళవెంట కన్నీరు ధారలుకట్టి కారుతున్నాయి. దీపం కాంతిలో రాజ్యం కన్నీటిని చూస్తుంటే కనకయ్యకు కడుపు తరుక్కుపోతోంది. పాపం, చిన్నపిల్ల- తెలిసీ తెలియక మోసపోయిందనిపించింది.

'అమ్మ నీకీ విషయాన్ని చెప్పొద్దు అంది-ఎలాగో నిన్ను మభ్యపెట్టమంది. కాని నాకే ఇష్టంలేకపోయింది. అసలే నీవు అమాయకుడవు .... ఇప్పటికే నీ కన్యాయం జేశాను; పాపాన్ని కడుపులో పెట్టుకున్నాను. నిన్ను మోసగించి ఆ పాపాన్నికూడ దాచుకోలేను. అందుకే చేసిన పాపాన్ని చేసినట్లు చెప్పాను....ఆ తర్వాత నీ యిష్టం-'

రాజ్యం మంచితనానికి కనకయ్యలో జాలి పొంగిపొర్లింది. అత్త తడిగుడ్డలతో గొంతుకోసేరకం. ఎంత మోసం? ఎంత మోసం? నన్ను మభ్యపెట్టమందా? అత్త కడుపున రాజ్యం తప్పపుట్టింది. నిజంగా రాజ్యం చాల మంచిది. ఎంత మంచిదికాకపోతే వున్న సంగతిని వున్నట్లు చెప్పుతుంది. రాజ్యం చెప్పకపోతే ఈ సంగతులన్నీ తన కెట్లా తెలుస్తాయి.

'నిన్ను మోసంచేసిన ఆ వెధవగాడ్ని మీ యిద్దరికి మళ్ళీ పెళ్ళి చేయిస్తాను-' అన్నాడు.

'తెలియదు బావ! ఎక్కడికో పారిపోయాడు. ఆ మోసగాడు తిరిగివచ్చి ప్రాధేయపడినా సరే వాడి మొగం కూడా చూడను-'

'నిజమా? వాడిమీద నీకింక మనస్సు లేదా?'

'లేదు బావ-'

కనకయ్య ఏదో ఆలోచిస్తున్నట్లుగా అడిగాడు, 'నే నంటే నీ కిష్టమేనా?'

'ఇష్టాన్ని పెంచుకుంటానికి ప్రయత్నిస్తాను బావ-'

'నేను చదువురాని మొద్దును రాజ్యం!'

'నేను చదువు వచ్చిన ఎద్దును బావ-'

'అయితే, పాత సంగతులన్నీ మర్చిపో. నీవు మళ్ళీ ఇప్పుడున్నావే పుట్టావనుకో. ఇకనుంచి నీవు కనకయ్య పెళ్ళానివి రాజ్యం-' అని రాజ్యాన్ని దగ్గరకు లాక్కున్నాడు.

రాజ్యం, కనకయ్య గుండెలమీద తల పెట్టుకుంది.

తనను మోసంచేసి తన దాటిన తాను పోయిన రామారావు రాసిన ఆఖరి వుత్తరంలోని కొన్నిమాటలు రాజ్యా




"వెయ్యి బస్తాలు సిమ్మెంటు కావాలి!"

"ఎందుకు?"

"భూమి అడుగున గది కట్టడానికి!"

"దేనికి?"

"సిమ్మెంటు బస్తాలు దాచిపెట్టడానికి!"

---

వున్నాడన్న విషయం వినేసరికి నేను పయినుండి క్రిందకు పడ్డట్టనిపించింది రాజీ! అందులో నీ బావనే పెండ్లియాడా నంటున్నావు. నీ బావను అసలు అలా ముట్టుకోనికూడ ఎరగనని నీవన్నప్పటికీ ఎందుకో నేను నమ్మలేకపోతున్నాను. అసలే నీవు చాల వుద్రేక స్వభావురాలవు .... ఏమో, ఏ బలహీన క్షణంలో ఏం జరిగి వుంటుందో? నీవు నన్ను అసహ్యించుకున్నా సరే—నా నమ్మకాలు. వూహాలు, ఆసలు అన్నీ సడలిపోయాయి. నేను మగవాడ్ని రాజీ! మరొకరితో ఒకే స్త్రీని పంచుకోలేను. నేను మానవాతీతుడ్ని కాను, కాలేనుకూడ. నాలో మనిషిలో వుండే అన్నిరకాల బలహీనత లున్నాయి. వాటిని అలానే వుండా లనుకుంటున్నాను. అందుకనే మన ఈ సమ్మంధాన్ని ఇంతటితో కట్ చేస్తున్నాను. నిన్నేదో మోసం చేశానని నన్ను నిందించకు. ఈ విషయంలో నా కెంత బాధ్యత వుందో నీకూ అంతే వుంది. నేను పిరికివాడ్ని....

రామారావు.

అవును. నిజంగానే పిరికి వెధవ! బావ అన్నట్లు ఈ రోజు నేను క్రొత్త జన్మ ఎత్తాను. బావ చదువురాని మొద్దు అయితే మాత్రం - బావలో వున్న సంస్కారం చదువుకున్న వాళ్ళల్లోగూడ లేదు. కనకయ్యబావ చాల మంచివాడు .... అనుకుంది రాజ్యం!